నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## వైఎస్ఆర్ కడప
శనివారం 01 మార్చి 2025 : పేజీలు 8

## బియ్యం గోదాం తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

స్టేజి వన్ నుండి వచ్చే బియ్యం సక్రమంగా లేకుంటే వెనక్కి పంపించండి

ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించాలి,

ఇంటి వద్దకు రేషన్ బండ్లు ఎందుకు పంపించడం లేదు ఎంఫర్స్మెంట్, తాసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం జాయింట్ కలెక్టర్



వార్త 4లో

# కడప జిల్లాకు మొండిచేయి!



- ★ 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో జిల్లాకు తీవ్ర నిరాశ
- ★ జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు దక్కని ప్రాధాన్యత
- ★ రూ. 812.54 కోట్లు మాత్రమే కేటాయింపు
- ★ హార్టికల్చర్ క్లస్టర్లలో జిల్లాకు దక్కని చోటు
- ★ ఉక్కు పరిశ్రమ ఉసేత్తని ప్రభుత్వం




**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం పేరుతో 2025-26 ఆర్థిక బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్‌ను చదివి వినిపించారు. రాష్ట్ర బడ్జెట్ పై జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకున్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు- ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తారని ఆశించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు నిధుల కేటాయింపుతోనే సరిపెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ఏర్పడ్డాక కూటమి సర్కార్ తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,22,359 కోట్లతో ఆర్థిక మంత్రి శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి 3 లక్షలు కోట్లు దాటిందని పెద్దలు చెబుతున్నారు. అయితే సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరిగాయి. ఈ బడ్జెట్ పై మొదటినుంచి జిల్లా ప్రజలు కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. జిల్లాలోనీ సాగునీటి ప్రాజెక్టులకు, ఇతర అభివృద్ధి పనులకు, తాగునీటి అవసరాలకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని ఆశించారు. అయితే ప్రభుత్వం నామ మాత్రపు నిధుల కేటాయింపుతోనే సరి పెట్టింది. కడప జిల్లా పరిధిలోని ప్రాజెక్టులకు, ఇతర ఖర్చులు కలిపి రూ. 812.54 కోట్లను మాత్రమే కేటాయించింది. గాలేరు నగరి సుజల స్రవంతి, గండికోట లిఫ్ట్ ఇరిగేషన్, వెలుగల్లె, మైలవరం ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ఆధునీకరణ ప్రాధాన్యతను చెబుతూనే నిధుల కేటాయింపులో మాత్రం చిల్లర విదిలింపులతో సరి పెట్టింది. జిఎన్ఎస్ఎస్ ఫేజ్ -1, 2 పనులకు సంబంధించి రూ.619.86 కోట్లను కేటాయించింది. అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు, లోయర్ సగిలేరు ప్రాజెక్టు పనులకు కలిపి రూ.26.76 కోట్లు కేటాయించగా, జిఎన్ఎస్ఎస్ - హంద్రీ నీవా, అలవలపాడు, ఎర్రబెల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకు కలిపి రూ. 2 కోట్లు కేటాయించారు. గండికోట, పిబిసి ఆర్ అండ్ ఆర్డర్ గ్రామాలకు రూ.36.01 కోట్లు, అవుకు టన్నెల్ పనులకు రూ.5 కోట్లు, ఇతర ఖర్చులు, సిబ్బంది జీత భత్యాలకు సంబంధించి రూ.122.89 కోట్లు కేటాయించి

## రాష్ట్ర బడ్జెట్‌లో సూపర్ సిక్స్ హామీలకు మొండి చెయ్యి

### సాగు నీటి రంగానికి తక్కువ కేటాయింపులు
### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి మేజర్‌న్యూస్: 2025-26 రాష్ట్ర బడ్జెట్లో సూపర్ సిక్స్ హామీలకు కూటమి ప్రభుత్వం మొండి చేయి చూపించిందన్నారు.గత ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలేనని వీటినే నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. నిరుద్యోగ భృతి క్రింద ఒక్కొక్కరికి నెలకు రూ 3 వేల చొప్పున అందరికీ ఏడాదికి రు 7,200 కోట్లు కావాలి.2024-25 లో పైసా ఇవ్వ లేదు. 2025-26 బడ్జెట్ లో కూడా పైసా కేటాయించ లేదు.రాష్ట్రం లో 83 లక్షల మంది బడి కి పోయే విద్యార్థులు వున్నారు.తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి ఏడాదికి రు 15,000 చొప్పున అందరికీ రు 12,450 కోట్లు కావాలి.2024-25 లో పైసా ఇవ్వలేదు. 2025-26 బడ్జెట్ లో రు 9,407 కోట్లు మాత్రమే కేటాయించడమయింది.ఇది కూడా మోసమే. రాష్ట్రంలో 53.52 లక్షల మంది రైతులున్నారు..అన్నదాత సుఖీభవ పథకం క్రింద ఒక్కొక్కరికి ఏడాదికి రు 20 వేల చొప్పున రు 10,706 కోట్లు కావాలి.2024-25 బడ్జెట్లో రు 4,500 కోట్లు

మిగతా 2లో

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### అన్ని కేంద్ర్రాల్లో సి సి కెమెరాలు విద్యార్థులు సమయానికి ముందే చేరుకోవాలి
### కడప ఆర్జెడి రవికుమార్

కడప ఎడ్యుకేషన్: మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు జిల్లాలో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి మార్చి 1 నుంచి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు ప్రారంభం కానున్నాయి.ఈ ఏడాది జిల్లాలో 152 జూనియర్ కళాశాలకు సంబంధించి 32,885 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.అభ్యర్దులకు సంబంధించిన హాల్ టికెట్లు ఆన్ లైన్‌లో జారీ అవుతున్నాయి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్ విద్యా శాఖ అధికారులు (ఆర్‌జేడి) అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.ఇందులో బాగంగా అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షల ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల నిఘా నీడలో నడవనున్నాయి.దీంతో పాటు పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లకు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు పరీక్షల నిర్వహణ పై శిక్షణా కార్యక్రమం కూడా పూర్తి అయ్యింది.

### పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా

ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచారు.ఇందుకోసం అన్ని పరీక్షా కేంద్రాల్లో కలిసి 950 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని ఆన్‌లైన్ స్ట్రీమింగ్ చేస్తున్నారు. ఆయా కేంద్ర్రాల్లో విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తున్నారనే విషయాన్ని అటు బోర్డు నుంచి ఇంటర్మీడియట్ అధికారులు, ఇటు జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షనున్నారు.దీంతో పాటు జిల్లాలో 13 పరీక్ష కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు.ఇక్కడ సిట్టింగ్ లేదా ఫ్లైయింగ్ స్క్వాడ్ల ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. ఇందులో భాగంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ తో పాటు పోలీసు బందోబస్తు కల్పించనున్నారు.జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు 3 టీమ్స్‌ను



మిగతా 2లో

# ఘనంగా టైలర్స్ దినోత్సవం

దర్జీ ఉంటేనే దర్జాగా బతకవచ్చు

బట్టలు అందంగా మలచి మన అందాన్ని పెంచేవాడు ఆత్మగౌరామాన్ని కాపాడే దర్జీ

చైర్మన్ వరప్రసాద్ మాజీ డైరెక్టర్



పులివెందుల, మేజర్ న్యూస్ : దర్జీ ఉంటేనే దర్జాని రాష్ట్ర వాల్మీకి సంఘ మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి, చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. శుక్రవారం పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న ఉమంతి టైలర్ షాపులో ప్రోప్రేటర్ నాగిరెడ్డి, అధ్యక్షుడు బాదుల్లా, శివారెడ్డి లు ఏర్పాటుచేసిన టైలర్స్ దినోత్సవం కేకును ముఖ్యఅతిథిగా హాజరైన అంబకపల్లె నారాయణస్వామి, చైర్మన్ వరప్రసాద్ లు విలియమ్స్ హౌ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి టైలర్ లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ నేను ఒక టైలర్ కుటుంబంలో నుంచే వచ్చాననిఆయన అన్నారు. లోమడ నారాయణస్వామి 9 మంది సంతానం ఉన్నప్పటికీ వారిని టైలరింగ్ చేసే పెంచి పోషించారన్నారు. దర్జీ ఉంటేనే ఎవరైనా దర్జాగా బతకచని ఆయన అన్నారు. సాధారణ మానవుని నుంచి రాజకీయ నాయకుడు వరకు దర్జీ వారికి కొలతలు తీసుకుని వారికి నచ్చిన రీతిలో బట్టలు కుట్టి ఇస్తారు అన్నారు. పూర్వము ధర్జీలు సూది దారంతో చొక్కాలు కుట్టే వారిని, కాలక్రమమైన టెక్నాలజీ పెరగడంతో ఇప్పుడు రకరకాల మిషన్లు వచ్చాయన్నారు. అనంతరం చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ అన్నారు బట్టలను అందంగా మలచి మన అందాన్ని పెంచేవాడు ఆత్మగౌరవాన్ని కాపాడే వాడే దర్జీ 1986లో విలియమ్స్ హౌ 11 నెలల పాటు ఎంతో శ్రమించి కష్టపడి ఫిబ్రవరి 28న కుట్టు మిషన్ ను అప్పటినుండి ఈ కుట్టు మిషన్లు వినియోగం లేక ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దర్జీలు దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందన్నారు. కాలక్రమమైన టెక్నాలజీ పెరగడంతోగుండీలు , కాజాలు వేసేందుకు కూడా మిషన్లు వచ్చాయన్నారు. పూర్వం పెద్దలు గంటల తరబడి కాజాల, గుండీలు సూదితో వేసేవా రన్నారు. ప్రభుత్వం దర్జీలను ఆదుకోవాలని ఆయన అన్నారు. అనంతరం చైర్మన్ వరప్రసాద్, నారాయణస్వామి నీ టైలర్లు దుష్యాల్వాలతో పూలహారలతో అనంతరం ట్రైలర్లకు స్వీట్లు పంపిణీ చేసి, అల్పాహారాన్ని వారు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘ అధ్యక్షులు రసూల్, సోపాల వీర ,టైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లైయింగ్ స్క్వాడ్ గా 10 సిట్టింగ్ స్క్వాడ్స్ తో పాటు డీఈవో, స్పెషల్ ఆఫీసర్ ఆర్ ఐ ఓ కూడా పరీక్షలను పర్యవేక్షించ నున్నారు. ఈ ఇంటర్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను పోలీసు బందోబస్తు నడుమ స్టోరేజ్ పాయింట్లలో భద్రపరిచారు.

**జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలు**

ఇంటర్ పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 64 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రధమ సంవత్సరానికి సంబంధించి 17114 మంది, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 15,771 మంది విద్యార్థులు ఈ పరీక్షలను రానున్నారు. 64 పరీక్షా కేంద్రాలకు 64 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ తో పాటు 700 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. మార్చి 1 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అన్ని పరీక్షా కేంద్రాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు 32 ,885 మంది విద్యార్థులకు 69 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.


## ఆర్టీసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికుడు



మైదుకూరు, మేజర్న్యూస్ : మైదుకూరు డిపో సర్వీసు బస్సులోని ప్రయాణికులు దిగిపోయిన అనంతరం ఆ బస్సు కండెక్టర్కు ప్రయాణికుడు బ్యాగును మరచిపోయిన వెళ్ళిపోయిన సంగతి గుర్తుంచుకొని ఆ బ్యాగును ఆర్టీసి సెక్యూరిటి సిబ్బంది సమక్షంలో తెరిచి చూడగా అందులో రూ. 10 వేలు నగదుతో పాటు ఇతర వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. పోగట్టుకున్న ప్రయాణికుడు తన టికెట్టును చూపించి అందులో ఉన్న వస్తువులు తెలిపారు. వెంటనే ఆర్టీటి సిబ్బంది వారి ఆ వస్తువులను అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆర్టీసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపాడు.

# కడప జిల్లాకు మొండిచేయి!

(మొదటి పేజీ తరువాయి)



ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఇవన్నీ చిల్లర విదిలింపులే. ప్రస్తుతం కేటాయించిన నిధులు కూడా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులలో 20 చెల్లింపు కూడా సాధ్యం కాదు. ఇక పనులు ఎలా ముందుకు సాగుతాయో ప్రభుత్వానికే తెలియాలి. కడప సర్కిల్ పరిధిలోని పనులకు రూ.3500 కోట్లు అత్యవసరంగా కావాలని జిల్లా అధికారులు గత కొద్ది రోజులుగా ప్రభుత్వాన్ని కోరుతూనే ఉన్నారు. జిల్లాకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు సైతం సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరుతున్నా ప్రభుత్వం వాటినే మాత్రం పరిగణలోకి తీసుకోలేదు. రాజోలి ఆనకట్ట నిర్మాణానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని స్వయానా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కానీ దాని ప్రస్తావనే ప్రస్తుత బడ్జెట్ లో లేకపోవడం విశేషం. ఇక గండికోట ప్రాజెక్టుకు సంబంధించి 22 గ్రామాల ముంపు బాధితులకు చెల్లించాల్సిన రూ.454 కోట్ల నష్టపరిహారంపై నిరాశే మిగిలింది. ఇక కుందు-పెన్నా ఎత్తిపోతల పథకం గురించి కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు. జిల్లాను హార్టీకల్చర్ హబ్ గా మారుస్తానని సీఎం చంద్రబాబు పదేపదే చెబుతున్నా ఆ దిశగా అడుగులు పడలేదు. ఆ విషయాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. పక్క జిల్లా అనంతపురంను బనానా (అరటి) క్లస్టర్ గా, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలను మ్యాంగో (మామిడి) క్లస్టర్ గా ఎంపిక చేసి ప్రత్యేక నిధులు కేటాయించిన ప్రభుత్వం కడప జిల్లా పై మాత్రం దృష్టి సారించలేదు. ఇక పారిశ్రామికంగా కొప్పర్తిని ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెబుతోంది. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం కొంతమేర నిధు లు కేటాయించి అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కొప్పర్తికి ప్రస్తుత బడ్జెట్ లో ఎటువంటి నిధులు కేటాయించలేదు. మౌలిక వసతుల కల్పనకు కూడా ముందుకు రాలేదు. ఇక ఉక్కు పరిశ్రమ ఊసే ఎత్తలేదు. గత బడ్జెట్ లో కొంత నిధులు కేటాయించి జిల్లా ప్రజల ఆశలు సజీవంగా ఉంచిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్ లో మాత్రం మొండి చేయి చూపింది. అదేవిధంగా కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులకు రాష్ట్రప్రభుత్వ వాటా, కడప, పులివెందుల వాటర్ గ్రిడ్లు వంటి వాటి ప్రస్తావన కూడా బడ్జెట్లో లేకపోవడం విశేషం. పులివెందుల సమీపంలోని అంతర్జాతీయ పశుపరిశోధనా కేంద్రంపై కూడా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని చూపింది. నిధుల లేమితో ఇక్కడ అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరగటం లేదు. ఈ కేంద్రానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయింపులు చేయాల్సి ఉన్నా ప్రస్తుత బడ్జెట్లో రూ.3 కోట్లు మాత్రమే కేటాయించారు. ఆ నిధులు కూడా ఆడిటోరియం, అడ్మినిస్ట్రేషన్ భవనాల కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. కడపలో రూ.12 కోట్లతో ఫుడ్ పార్కును ఏర్పాటు చేస్తానని 2019-24లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పదేళ్లుగా ఫుడ్ పార్క్ కాగితాలకే పరిమితమైంది. ఈ ఫుడ్ పార్క్ ఏర్పాటుతో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేది. దీని ప్రస్తావన కూడా ప్రస్తుత బడ్జెట్ లో లేకపోవడం విశేషం. అపెరల్ పార్కు, టెక్స్ టైల్ పార్క్ వంటి వాటి ఊసే లేదు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ప్రాంతాల్లో ఉన్న చేనేతలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు.

## రాష్ట్ర బడ్జెట్లో సూపర్ సిక్స్ హామీలకు మొండి చెయ్యి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించి పైసా కూడా విడుదల చేయలేదు. 2025-26 బడ్జెట్లో కేవలం రు 6,300 కోట్లు కేటాయించడమయింది. ఇది రైతులను మోసం చేయడమే. రాష్ట్రంలో 50 సంవత్సరాలు 60 సంవత్సరాల మధ్య వయసు వున్న యస్సీ,ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలు 17 లక్షల మంది వున్నారు. ఒక్కొక్కరికి నెలకు రూ 4000 చొప్పున ఏడాధికి 8160 కోట్లు కావాలి. 2024-25లో పైసా ఇవ్వలేదు. 2025-26 లో కూడా కేటాయింపులు లేవు. పక్కా మోసం గురూ! 19 - 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలు 2.07 కోట్ల మంది వున్నారు. మహాశక్తి పథకం క్రింద నెలకు ఒక్కొక్కరికి రూ 1500 చొప్పున అందరికీ ఏడాదికి రు 37,313 కోట్లు కావాలి. 2024-25లో పైసా ఇవ్వలేదు. 2025-26 లో కూడా పైసా కేటాయించ లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం క్రింద ఏడాదికి రు 3000 కోట్లు కావాలి 2024-25 లో అమలు చేయలేదు. 2025-26.లో కేటాయింపులు లేవు. సాగునీటి రంగానికి అరకొర నిధుల కేటాయింపు. కాంగ్రెస్ పాలనలో మొత్తం బడ్జెట్ లో 15 శాతం నిధులు సాగునీటి రంగానికి కేటాయించేవారం. ఆ ప్రకారం ఈ బడ్జెట్లో రూ.49,000 కోట్లు కేటాయించాలి. కానీ రూ.18,029 కోట్లు మాత్రమే కేటాయించడమైంది. సూపర్ సిక్స్ హామీల కే పంగనామాలు పెట్టిన కూటమి ప్రభుత్వానికి పరిపాలించే నైతిక అర్హత లేదు. వెంటనే రాజీనామా చేసి మళ్ళీ ప్రజా తీర్పు కోసం అసెంబ్లీ ఎన్నికలు జరపాలన్నారు.

## మాదిగల చర్మా కారులు పారిశ్రామిక వేత్తలగా ఎదగాలి

### లిడ్ క్యాప్ డైరెక్టర్ గొడుగునూరు రాజశేఖర్

కాశినాయన, **మేజర్న్యూస్ :** బద్వేల్ నియోజక వర్గంలో 7 మండల పరిధిలోఅట్టడుగున ఉన్న మాదిగల చర్మాకారులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని లిడ్ క్యాప్ డైరెక్టర్ గొడుగునూరు రాజశేఖర్ పేర్కొన్నారు. ఆయనపోరుమా మిళ్లలో ఆయన మీడియాతో మాట్లా డుతూమాదిగల చర్మా కారులకు పారిశ్రామిక వేత్తలగా ఎదగాలి వారి జీవన విధానాన్ని మర్చాలని గొప్ప ఉద్దేశముతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికలలో లిడ్ క్యాప్ నకు, రూ.110కోట్లు నిధులను కేటాయించి లిడ్ క్యాప్ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యాలనే ముఖ్య ఉద్దేశముతో చదివి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన నిరుద్యగా యువతకు సబ్సిడి లోన్స్ ఇవ్వాలని 7,50, 000లతో మొబైల్ వ్యాన్, ద్వారా వ్యాపార ముతో వారు స్వతంత్రంగా బ్రతుకు తూవారితల్లీదండ్రులకుకూడపట్టణంలో రోడ్డు ఇరువైపుల చెప్పులు కుట్టే వారికి వృత్తి పరంగా ఎండలో కూర్చుని చెప్పుల కుట్టే వారికి ఒక ఫాన్సీ గొడుగులు,పనిముట్లు,లెదర్, కొనుగోలు చేసి ఇచ్చి వారి జీవితాల లో సంతోషమును నింపాలని, వారి జీవనోపాధి నిమిత్తమై అనేక రకాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 2018 పైలట్ ప్రాజెక్ట్గా అప్పటి కడప జిల్లా తెలుగు దేశము పార్టీ అధ్యక్షుడు, ఇంచార్జి రెడ్డి ప్ప గారిశ్రీనివాసరెడ్డియొక్కసహాయ సహకారాలతో, లిడ్ క్యాప్ డైరెక్టర్ గొడుగునూరు రాజశేఖర్ మరియు సిఎల్ఆర్ఐ చెన్నై ఆధ్వర్యములో కడప జిల్లా మండలలో సర్వే చేసి రిపోర్ట్ను కూడ అప్పటి కలెక్టర్ హరి కిరణ్ కి ఇవ్వడం జరిగిందన్నారు. బద్వేల్ మండలం చేన్నంపల్లె పొలం సర్వే నంబర్ 1580/ బి. విస్తీర్ణం 3. 64 సెంట్లు 2018 ప్రభుత్వ స్థలం మాదిగ చర్మకారుల జీవనోపాది నిమిత్తం లెదర్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్( భవనం)నిర్మించుకొనుటకు లిడ్ క్యాప్ ద్వారా



సీఎఫ్ సి సెంటర్ ఏర్పాటునకు పై సర్వే నంబర్ గల స్థలమును కేటాయించడంజరిగింద న్నారు. 2018 సం: రములో పై సర్వే నెంబర్ గల పోలములో తెలుగు దేశము పార్టీ ప్రభుత్వంలో తిరిగి లిడ్ క్యాప్ భవనం ఏర్పాటు చేసి మాదిగలకు కామన్ పేసిలిటి సెంట ర్ ఏర్పాటు చేసి మాదిగలకువ్యాపా ర నిమిత్తం అక్కడి వారికి అవకాశం కల్పించాలని మా మాదిగ చర్మకారు ల మీద యువతీ యువకులకు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటునకు 1ఎకరం స్థలం భవనమునకు 2.50 సెంట్లు మాదిగ కుటుంబాల వారిని గృహ నిర్మాణం ఏర్పాటు మరియు అనుమతి లిడ్ క్యాప్ ద్వారా కేటాయించి మా మాదిగల కు వ్యాపారము చేసు కొనుటకుజీవ నోపాధి కి స్థలం మంజూరు చేయ వలసినది కోరడమైనది. ఈకార్యక్ర మంలోరాష్ట్ర మాజి డైరెక్టర్ గొడుగు నూరు రాజశేఖర్, చింతలచెర్వు మాజి ఉప సర్పంచి గొల్లపల్లి మల్లయ్య, దళిత నాయకులు ఒబయ్య, బాలయ్య,జి.జయరాజు, ఆర్ ఒబయ్య, గోపయ్య మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణం కొరకు విరాళం



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల దారిలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తం రెడ్డి 10 వేల రూపాయలు సర్వోత్తం రెడ్డి,వైసీపీ రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూరు రసూల్ ల చేతుల మీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. అలాగే రవణప్ప సత్రం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం 5 వేల రూపాయలు విరాళంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు చేతులమీదుగా రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలను విస్తృతం చేసేందుకు ప్రతిఒక్కరు సహాయ సహకారాలు అందించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా దాతలకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్.సుధీర పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎల్ సుధీర రసాయనిక శాస్త్ర అధ్యాపకురాలిగా 28 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. 2025 ఫిబ్రవరి 28వ తేదీ సుధీర పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగినది. మేడం ఒక మంచి ఉపాధ్యాయురాలిగా, క్రమశిక్షణకు మారుపేరుగా, విద్యార్థులకు చక్కగా బోధించేవారు. సంవత్సర ప్రారంభంలో రసాయనిక శాస్త్రం వారి అభిరుచులకు,భవిష్యత్తుకు ఎలా ఉపయోగపడుతుంది అని సంభాషిస్తూ ఉదాహరణలతో అర్థమయ్యే రీతిలో బోధించేవారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని వారిని ప్రోత్సహిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మేడం వద్ద విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థినిలు ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి పదవులలో ఉన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ సి.బాల నారాయణ ఏ.విశ్వనాథ రెడ్డి, ఎన్.శివ ప్రకాష్ రెడ్డి,ఎల్.చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, డాక్టర్ యు. శ్రీనిత, డాక్టర్ ఎస్. సుగుణ,డాక్టర్ రాధిక,గంగిరెడ్డి,వాణి,గౌతమి, సృజన,రమీజా,జనార్ధన,శ్రీనివాసులు రెడ్డి, ఆనందరాజు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందము,బంధువులు శ్రేయోభిలాషులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి మేజర్‌న్యూస్ : కుట్టు మిషన్‌ను నమ్ముకొని స్వయం ఉపాధి ద్వారా కొన్ని లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తులసి రెడ్డి అన్నారు. ఇందులో మహిళలు ఎక్కువగా వుంటారని, వీరిలో ఎక్కువ మంది దారిద్ర్య రేఖకు దిగువన వుంటారని ,వీరిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచ ధర్జీల దినం సందర్భంగా వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ధర్జీలు రత్నను,సుప్రీం టైలర్ నాయబ్ రసూల్‌ను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయూత పథకం క్రింద అర్హులైన దర్జీలందరికీ ఏడాదికి రు 10,000లు ఆర్థిక సాయం చేసే దని,టిడిపి కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయడం శోచనీయమని,దీనిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సబ్సిడీ ద్వారా ఆధునిక యంత్ర సామాగ్రిని అందించాలని,ఉచితంగా కరెంటు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో తులసి రెడ్డి సతీమణి శ్రీమతి నర్రెడ్డి అలివెలమ్మ,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, బండారు వెంకటేష్, ఉత్తన్న,బద్రి, వెంకటేష్, మహబూబ్ బాషా, రవి, రమణ, వేమా రాజా, నాగరాజు, రఫీ, వెంగయ్య, కృష్ణయ్య, మునీర్ పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ డే వేడుకలు

### ఏఎంఓ వీరేంద్రరావు యాదవ్



**కాశినాయన, మేజర్‌న్యూస్:** కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం రవీంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయని ఏ ఎం ఓ వీరేంద్ర రావు యాదవ్, ఎం ఈ ఓ నిర్మల, సహాయ ఏఎంవో విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం వారు రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న జాతీయ సైన్స్ డే వేడుకలను ఆకస్మికంగా పరిశీలించారు. గైడ్ టీచర్లు పరిమళ జ్యోతి, విజయలక్ష్మి, వాకా చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. అధికారులు ఒక్కో విద్యార్థి దగ్గరకు వెళ్లి ఆయా ప్రాజెక్టుల వివరాలను, ప్రాధాన్యతలను అడిగి తెలుసుకున్నారు. శిరీష,వహీద, రసీద, రుక్సర్,గణేష్, పీరాంబి, హాసీనా, అభినిష తదితర విద్యార్థులు తమ ప్రాజెక్టులను చక్కగా అధికారులకు వివరించారు. విద్యార్థుల ప్రతిభను అధికారులు ప్రశంసించారు. వారు తయారు చేసిన ప్రాజెక్టులను ఆంగ్లంలో వివరించిన తీరును అధికారులు అభినందించారు. చక్కగా ఇంగ్లీషులో విద్యార్థులు మాట్లాడుతున్నారంటూ ప్రశంసించారు. విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడటం ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనమని వారు తెలిపారు. సైన్సు డే సందర్భంగా చక్కని ప్రదర్శనలు చేసి తమ ప్రతిభను చాటుకున్న పలువురు విద్యార్థులకు ఏ ఎం ఓ వీరేంద్ర రావు యాదవ్ బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ చేతుల మీదుగా రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా వీరేంద్ర రావు యాదవ్, ఎంఈఓ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల చక్కని అవగాహన కలిగి ఉన్నారని ప్రశంసించారు. గైడ్ టీచర్లను, పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంతటి ప్రతిభనుప్రదర్శించడం గొప్పగా ఉందంటూ కొనియాడారు. పాఠశాల వాతావరణం అద్భుతంగా ఉందంటూ ప్రశంసించారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలంటే చులకన భావం వీడి తమ బిడ్డలను ప్రభుత్వ బడికే పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ బేగం, ఉపాధ్యాయులు రవీంద్రబాబు, దాదా పీర్,మహేష్ కుమార్, సురేష్ కుమార్, ఏఏఎం విజయభాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదివినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలం



వేంపల్లి, మేజర్‌న్యూస్: ప్రణాళిక బద్ధంగా చదివినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలమని ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) అధ్యక్షులు బైరిశెట్టి వెంకటసునీల్ కుమార్, మహిళా విభాగ్ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ,మోటివేషనల్ ట్రైనర్ మిట్టా శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం వేంపల్లెలోని తల్లిశెట్టి శేషమ్మ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) మరియు ఆవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా మోటివేషన్ ట్రైనింగ్,కెరియర్ గైడెన్స్ లో ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన వేంపల్లె పట్టణానికి చెందిన మిట్టా శ్రీకాంత్ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడం ఎలా? లక్ష్యాన్ని సాధించడం కోసం ఎలా పని చేయాలి? పరీక్షలలో పాటించవలసిన నియమాలు,ఇలాంటి మరెన్నో విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అవోపా,అవోపా మహిళా విభాగ్ ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, కార్యవర్గ సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### సమయాన్ని, వనరులను సద్వినియోగం చేసుకోవాలి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రతి విద్యార్థి సమయాన్ని, అందుబాటులో ఉన్న వనరులను అంది పుచ్చుకోవాలని విశ్రాంత జిల్లా ఆరోగ్య, విద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్) మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి ల అధ్యక్షత న స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో పబ్లిక్ పరీక్షలకు హాజరవబోతున్న 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు విశ్రాంత జిల్లా ఆరోగ్య, విద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ రెడ్డి పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి జయించడం ఎలా అనే అంశం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ గుణశేఖర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్య సాధనకు విశ్లేషణత్మాకమైన ఆలోచన తోడైతే విజయం సాధించడం చాలా సులువు అని, ఉన్న సమయాన్ని, వనరులను సద్వినియోగం చేసుకొంటూ భావోద్వేగాలను నియాంత్రించుకొంటూ స్వీయ అవగాహనతో తనలోని బలహీనతలను, బలాలుగా మలచుకోవడానికి అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ విద్యార్థి ఎంచుకున్న జీవిత లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తధ్యం అన్నారు. పరీక్షల సమయంలో అనవసరం అయిన ఆలోచనలు విడనాడి మనసును అదుపులో పెట్టుకుని తగినంత నిద్ర మరియు పోషకాహారాలు తీసుకొంటూ యోగ, ధ్యానం తో ఒత్తిడిని జయించవచ్చు అని, ఒత్తిడిని జయిస్తే విజయం సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 3కోట్ల డిఎంఎఫ్ నిధులతో త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు

### పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శేషఫణి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం రానుంది. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సారథ్యంలో సుమారు రూ.3 కోట్లతో త్రాగునీటి పైపులైను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేష ఫణి తెలిపారు. ఈరోజు వినాయక నగర్ లో త్రాగునీటి పైపులైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పట్టణంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉ న్న పలు కాలనీలలో పైపులైనులను వేస్తున్నామని అన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో యర్రగుంట మున్సిపాలిటీకి డిఎంఎఫ్ నిధులు మంజూరీ చేయించారని తెలిపారు. వినాయక నగర్, ఏరువాక గంగమ్మ గుడి వీధి, పుష్పగిరి మాన్యం తదితర వీధి లలో ఈ పైపులను పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు ఈ పైపులను వేసే చోట నీటి కుళాయిలు బిగిస్తామని తెలిపారు. పెండింగ్ నీటి ఇంటి పనులను చెల్లించిన వారికి కొళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ ఏఈ సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.

## శిల్పారామంలో పచ్చదనం పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి

### శిల్పారామాన్ని సందర్శించిన సీఈవో



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సి.ఈ.ఓ వి. స్వామి నాయుడు శుక్రవారం శిల్పారామం, పులివెందుల మరియు ఉలిమెల్ల లేక్ సందర్శించారు. సందర్శనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురించి చర్చించారు. శిల్పారామంలో పచ్చదనం మరియు పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి అని ఆదేశించారు. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఉలిమెల్ల లేక్ నందు సందర్శకుల కోసం ఉచిత రక్షిత త్రాగునీరు (ఆర్ ఓ వాటర్ ప్లాంట్), టికెట్ కౌంటర్ నందు బారికేడ్ మరియు అక్కడ ఉన్న తాత్కాలిక స్టాఫ్ కి వారానికి ఒకటి సెలవు మంజూరు చేశారు. దీనితో పాటు ఉలిమెల్ల లేక్ నందు కూడా ప్రతి ఆదివారం మరియు పండుగ రోజులలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్, ఏ.ఈ వెంకటసుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైజర్లు ఇస్మాయిల్ సాహెబ్, సుబ్బారావు, ఉలిమెల్ల లేక్ సూపర్వైజర్ వరప్రసాద్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బియ్యం గోదాం తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని బియ్యం గోదామును జాయింట్ కలెక్టర్ ఆదిత్ సింగ్ అకస్మికతనికి చేశారు. ఈ సందర్భంగా ఆమె గోదాంలోని బియ్యాన్ని పరిశీలించారు. స్టేజి వన్ నుండి కొన్ని మూటలు సక్రమంగా రావడం లేదని గోదాం డిటి అన్న దృష్టికి తీసుకువెళ్లగా బియ్యం సక్రమంగా లేకపోతే వాటిని పరిశీలించి వెంటనే వెనక్కి పంపించాలన్నారు. నాణ్యతలేని బియ్యాన్ని ప్రజలకు ఎందుకు ఇస్తున్నారని, ఇలాంటి బియ్యం వచ్చినప్పుడు మా దృష్టికి తీసుకురావాలని, ఇప్పుడు గోదాంలో ఉన్న బియ్యాన్ని వెనక్కి పంపించాలని గోదాం డిటి నాగరాజుకు తెలిపారు. అనంతరం తాసిల్దార్ నజీర్ అహ్మద్, ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీ, సుధీర్, ఆర్ ఐ లను పిలిచి ప్రజలకు రేషన్ బియ్యాన్ని డోర్ డెలివరీ ఆటోల ద్వారా ఎందుకు చేయించలేదని ఆమె అన్నారు. ప్రతినెల ఎండియూ ఆపరేటర్లకు అకౌంట్లో డబ్బులు పడుతున్నాయి కదా వారు చేయాల్సిన పని వారితో ఎందుకు చేయించలేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి కార్డుదారునికి రేషన్ బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ బియ్యం పక్క దావపడితే ఉపేక్షించేది లేదన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10:30 గంటలకు స్థానిక స్త్రీ శక్తి సభా భవనంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలో వెలుగు, త్రాగునీరు పారిశుద్ధ్యం, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి హామీ, వ్యవసాయం, వైద్య మరియు ఆరోగ్యం పశుసంవర్ధక,అటవీ,విద్యా, ఇరిగేషన్ , విద్యుత్, స్త్రీ మరియు శిశు సంక్షేమం, రెవెన్యూ శాఖలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని సంబంధిత మండల అధికారులు పూర్తి సమాచారంతో హాజరవ్వాలని ప్రజాప్రతినిధులైన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు జడ్పిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అందరూ హాజరవ్వాలని అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు కోరారు

## సైన్స్ పరికరాలప్రదర్శన విద్యార్థులకు విజ్ఞానాన్ని అందిస్తుంది ఎంఈఓ రమణారెడ్డి





జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: సైన్స్ పరికరాల ప్రదర్శన విద్యార్థులకు విజ్ఞానాన్ని అందిస్తుందని ఎంఈఓ రమణారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం రేడియన్స్ హైస్కూల్లో జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చదువులో మంచి జ్ఞానాన్ని సంపాదించాలంటే సైన్స్ చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు విద్యార్థులకు అప్పుడప్పుడు ప్రాక్టికల్ గా తెలపడం వలన ప్రశ్నించే తత్వం ఏర్పడి వారి మెదడు చురుకుగా పని చేస్తుందన్నారు. అనంతరం కరస్పాండెంట్ దస్తగిరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం మా పాఠశాలలో జరుపుతున్నామని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారి ఉద్దేశాలను అనుగుణంగా సైన్స్ ఫెయిర్ జరుపుతున్నామన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో వర్షపు పెంపకం గ్రీన్ హౌస్, డ్రిప్ ఇరిగేషన్, చంద్రయాన్ 3, మైలవరం ఆనకట్ట, ఊపిరితిత్తులు, బ్లడ్ టెస్ట్, సైన్స్ పరికరాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవదానం ,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సురేంద్ర విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య హైస్కూల్‌లో ఘనంగా విజ్ఞాన మేళా



వేంపల్లె మేజర్ న్యూస్:స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ లో ఘనంగా విజ్ఞాన మేళా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సంధర్భంగా శుక్రవారం వేంపల్లెలోని శ్రీ చైతన్య, శ్రీనివాస, నారాయణ, ఉషాకిరణ్, ఉర్దూ హైస్కూల్లో విజ్ఞాన మేళాను నిర్వహించారు. ఆయా పాఠశాలలో విజ్ఞాన మేళా నిర్వహించడంతో ఉత్సహ భరితంగా విద్యార్థులు ఆయా ప్రయోగాలు చేపట్టి ప్రదర్శనలో పెట్టారు. ప్రదర్శనలో పర్యావరణ పరిరక్షణ, సౌర శక్తి, విద్యుత్ ఉత్పత్తి, రోబోటిక్స్, జల సంరక్షణ, ఆరోగ్య శాస్త్రం, భౌతికశాస్త్ర ప్రయోగాలు, భూగర్భ విశ్లేషణ, భవిష్యత్తు టెక్నాలజీ వంటి అనేక ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించి ప్రదర్శించారు. విద్యార్థులు పెట్టిన ప్రదర్శనలను పరిశీలించి, వారి ప్రతిభను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు మెచ్చు కోవడం జరిగింది. భారతీయ శాస్త్రవేత్త, భౌతికశాస్త్ర నోబెల్ విజేత సర్ సివి రామన్ జీవిత విశేషాలను విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ ప్రదర్శన విద్యార్థుల సృజనాత్మకతను, పరిశోధనా మనస్తత్వాన్ని ప్రదర్శించే వేదికగా నిలిచిందని శ్రీచైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. రామన్ కృషితో రామన్ ఎఫెక్ట్ అనే కొత్త ఆవిష్కరణ ద్వారా ప్రపంచానికి భారతదేశ ప్రతిభను చాటగలిగినట్లు చెప్పారు. శాస్త్ర పరిశోధనలో ఆసక్తి పెంచుకొని నూతన ఆవిష్కరణలతో దేశ అభివృద్ధికి సహకరించాలని విద్యార్థులను ఆయన కోరారు. విద్యార్థులు తమ స్వంత ఆలోచనలతో ప్రాజెక్టులను రూపొందించడం అనేది విజ్ఞానాన్ని పెంచుకోవడానికి నిదర్శనం అన్నారు. అన్వేషణ ద్వారా విజ్ఞానం విస్తరిస్తుంది అన్నారు. ప్రదర్శనలు అనేది విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవడానికి సహాయపడుతుంది అన్నారు. అలాగే వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడ సివి రామన్ చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు నివాళులర్పించారు. సివి రామన్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి సైన్స్ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఓబుల్ రెడ్డి, మలేశ్వరమ్మ, సతీష్, శ్రీనివాస హైస్కూల్ కరస్పాండెంట్ కేశవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతస్థానం

### చదువుతోనే ఏదైనా సాధించవచ్చు - వీడ్కోలు సమావేశంలో ఎంఈవోలు చెన్నయ్య, ప్రమీల




గోపవరం మేజర్ న్యూస్ ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని బద్వేలు ఎంఈఓ లు ఎన్.చెన్నయ్య, డి.ప్రమీల లు పేర్కొన్నారు. శుక్రవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంఈఓ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చని, మనిషి మనుగడకు చదువు సంస్కారం ఎంతో అవసరమని సూచించారు. కొద్ది రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని విద్యార్థులు చదవడం, రాయడం పై దృష్టి పెట్టాలన్నారు. ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో ప్రతి విద్యార్థికి పరీక్షల కొరకు అభ్యసన అనేది అంతే అవసరం అని,అభ్యసన ద్వారానే ఆయుధం అనే జ్ఞానం, శక్తిని సంపాదిస్తారని, అభ్యసన ద్వారానే మానసిక దృఢత్వం ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తద్వారానే విజయం సునాయసమవుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొవాలని, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తపన ఉండాలన్నారు. చదివింది చదవాల్సింది మాత్రమే గుర్తుకు రావాలని, అర్థం కాని అంశాలను గురువులతో లేదా తన తోటి మిత్రులతో అడిగి తెలుసుకొని అర్థమయ్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా తన ముందున్న లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. స్టాఫ్ సెక్రటరీ, తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఈ సమయంలో విద్యార్థులకి అత్యంత విలువైన సమయం అని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యంశాలను ప్రణాళిక ప్రకారంగా తయారు చేసుకొని చదువే లక్ష్యంగా పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన ఎంత బలంగా ఉంటే అంత ఎక్కువ ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అభ్యసన వలన ఆత్మవిశ్వాసం అమాంతం పెరిగి పరీక్ష రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. నేటి కాలంలో అవసరానికి మించి వాడుతున్న పరికరం మొబైల్ ఫోన్ అని, ఇది సమయాన్ని వృధా చేయడమే కాకుండా, చదువుపై ఏకాగ్రత లేకుండా చేస్తుందని, మెదడుపై, కంటి చూపుపై ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. ప్రస్తుతం పరీక్షల వరకు పక్కన పెట్టకపోతే సంవత్సరం మొత్తం కష్టపడ్డ శ్రమ వృధానే అవుతుందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టేకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య, ఉపాధ్యాయులు టి.వి.సుబ్బారావు, పి.సుబ్బరాయుడు, ఎస్.వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, వై.రామ మోహన్, డి.ఇందిర, ఎం.నరేష్, పి.సుబ్రహ్మణ్యం, ఆర్.వెంకటసుబ్బయ్య పి.చక్రపాణి, రమణారెడ్డి, మెర్సీ పాల్, హరిప్రియ, మనోరమ, విద్యా కమిటీ చైర్మన్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపేటలో స్వైర విహారం చేస్తున్న దొంగలు..

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేటమండల వ్యాప్తంగా దొంగలు రెచ్చిపోతున్నారు.. ఈ మధ్యకాలంలోనే దేవాలయాల్లో , పలు నివాస గృహాల్లో దొంగతనాలకు పాల్పడిన దొంగలు ఈసారి చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు. వివరాల్లోకెళ్తే జాతీయ రహదారి పైన ఉన్న పేరారెడ్డి కొట్టాలు గ్రామానికి చెందిన ఆవుల లలితమ్మ అనే మహిళ రోడ్డు దాటుకుని వెళుతుండగా బైక్ పైన వచ్చిన దుండగులు అమ్మ కర్నూల్ కి ఎటు పోవాలి అని అడుగుతూ లలితమ్మను లిప్త పాటు కాలంలో ఏ మార్చి మెడలోని నాలుగు తులాల బంగారు చైను ని లాక్కెళ్లారు. ప్రస్తుత ధరల ప్రకారము గొలుసు విలువ సుమారు మూడు లక్షల పైచిలుకు ఉంటుందని తెలుస్తోంది. వెంటనే బాధితులు ఖాజీపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ మోహన్ అక్కడికి చేరుకొని సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా సీసీ కెమెరాల్లో ద్విచక్ర వాహనం యొక్క నంబరు సరిగా కనిపించలేదు దీనిపైన మరింత లోతైన విచారణ చేసి మాకు న్యాయం చేయవలసిందిగా బాధితులు పోలీసులను వేడుకున్నారు. ఏది ఏమైనా ఖాజీపేట పట్టణంలోనూ, మండల గ్రామాల్లోనూ అధికంగా దొంగతనాలు జరుగుతుండడం పట్ల ప్రజలు భయభ్రాంతులకు లోను అవుతున్నారు. పోలీసులు ఆటోలలో మైకులను పెట్టి ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికీ దొంగలు ఇలా రెచ్చిపోవడం ప్రజల్లో అభద్రతాభావం మరింత పెరగడానికి కారణం అవుతుంది. ఇల్లు విడిచి వెళ్ళాలన్నా ఏదైనా శుభకార్యాలకు నగలతో వెళ్లాలన్న ఏ సంఘటన జరుగుతుందో అనే భయం ప్రజల్ని వెంటాడుతుంది. పోలీసులు మరిన్ని కఠిన చర్యలు తీసుకొని ప్రజలో భద్రత పట్ల నమ్మకం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఏ ఒక్క సంఘటనలోనూ దొంగలను పట్టుకోలేకపోవటం పోలీస్ శాఖకు తలనొప్పిగా మారింది. విచారణ మరింత లోతుగా చేసి వరుస దొంగతనాలతో సవాల్ విసురుతున్న దొంగలను నియంత్రించాల్సిన బాధ్యత పోలీస్ శాఖ పైన ఉంది.

# ఘనంగా బాబూ రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి వేడుకలు




ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేట బస్టాండులో ఖాజీపేట మైనారిటీ నాయకుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో భారత మొదటి రాష్ట్రపతి శ్రీ బాబు రాజేంద్రప్రసాద్ గారి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాజీ గౌస్ మాట్లాడుతూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారత దేశపు మొట్టమొదటి రాష్ట్రపతి అయన 1950 నుండి 1962 వరకు రాష్ట్రపతి బాధ్యతలను నిర్వహించారు. ప్రజలుఈయన్ని ప్రేమగా గౌరవంగా బాబు అని పిలిచేవారనీ అన్నారు. బాబూ రాజేంద్రప్రసాద్ భారతీయ రాజకీయ నాయకుడిగా భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్రోద్యమ కాలంలో చేరారు. బీహార్ లో ప్రముఖ నాయకుడిగా ఎదిగారు. మహాత్మా గాంధీ మద్దతుదారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం 1941లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. 1946 ఎన్నికల తర్వాత ఆహారం వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించారు. 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యాంగ అవతరించిన తర్వాత రాజ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డారు. 1951 స్వాతంత్రిక ఎన్నికల తర్వాత మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు,భారత తొలి రాష్ట్రపతి, రాజ్యాంగ పరిషత్ చైర్మన్ ,న్యాయవాదిగా న్యాయ వ్యక్తికి గౌరవం తెచ్చిన మహనీయుడు అయిన భారతరత్న డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారి గురించి ప్రస్తుత తరం వారు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ జిల్లా చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ ఖాజీపేట మైనార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్ చరిత్రకారులు షేక్ ఇంతియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**విద్య మాత్రమే అభివృద్ధికి పునాది**

**విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీలో – తాసిల్దార్ శ్రీవాణి..**




వల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రతి విద్యార్థిని ఇష్టపడి చదవాలని వల్లూరు మండల తాసిల్దార్ శ్రీవాణి అన్నారు, మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు రేపటి మార్పు కోసం మనమందరం కృషి చేస్తాం చైర్మన్ ఆంజనేయులు (అంజి) ఆధ్వర్యంలో విద్య సామాగ్రి పంపిణీ చేసిన ముఖ్యఅతిథి మండల తాసిల్దార్ శ్రీవాణి, ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు, మానసికంగా దృఢంగా ఉండి పరీక్షలను రాయాలన్నారు, రేపటి భవిష్యత్తు విద్యతోనే అని తెలిపారు, ఇష్టపడి చదివి ప్రతి విద్యార్థిని గొప్ప స్థాయికి రావాలని తెలియపరిచారు, విద్యార్థుల కు ప్రేరణగా సేవా కార్యక్రమాలు అని రేపటి మార్పు కోసం మనమందరం కృషి చేస్తాం సభ్యులను అభినందించారు, అనంతరం ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవడానికి కృషి చేయాలని నిరంతరం పట్టుదలతో ముందుకు సాగాలని విద్య మాత్రమే అభివృద్ధికి పునాది అవుతుందని తోనే ఉన్నత స్థాయికి చేరుకోగలమని తెలిపారు, ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ నసీం మునిషా, ట్రస్ట్ సభ్యులు కానిస్టేబుల్ అకేటి వెంకటకుమార్, హరి,సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ జాతీయ సైన్స్ దినోత్సవ ప్రదర్శనతో గుర్తించవచ్చు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ జాతీయ సైన్స్ దినోత్సవ ప్రదర్శనతో గుర్తించవచ్చని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.నిర్మలాదేవి పేర్కొన్నారు శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని,విద్యార్థులతో వివిధ అంశాల పైన సైన్స్ ద్వారా తయారు చేసుకుని ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యా యులు కె.ప్రభాకర్ రావు, కె.పరిమళ, ఎ.చంద్రమౌళి, ఎస్.హేమలత తోపాటు ఉపాధ్యాయ బృందం యొక్క సహకా రముల తో ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా సైన్స్ తో ఉపయోగపడే అనేక ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది.సైన్స్ ద్వారా ప్రపంచం ఎంత అడ్వాన్సుగా ముందుకు వెళ్తున్నప్పటికీ ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలను అరికట్టలేక పోవడం విచారకరం.దీనిపై ఒక గేయాన్ని విద్యార్థులు పాడి వినిపించారు.సైన్స్ ప్రదర్శనలలో ముఖ్యమైనవి టెలిస్కోప్,వాతావరణానికి సంబంధించిన అంశాలు,వాతావరణ సమతుల్యతను వివరించే అగ్నిపర్వతం,వాటర్ టెస్టర్ వివిధ కథకాలు దర్పణాలకు సంబంధించినవి వాన నీటి సంరక్షణ జీవశాస్త్ర సంబంధించి వివిధ రకాల పటాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించడం జరిగింది.ఇవన్నీయు విద్యార్థులు తయారు చేసి సాయంత్రం వరకు ప్రదర్శించడం జరిగింది.ఈ ప్రదర్శనలను పాఠశాల్లోని విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయులు చాలా ఆసక్తి కరంగా తిలకించడం జరిగింది.జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల తెలుగు సీనియర్ పండితులు లెక్కల కొండారెడ్డి అధ్యాపకులకు నాణ్యమైన భోజన వసతి కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులందరు తెలుగు సీనియర్ పండితులు లెక్కల కొండారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల కందుల అమ్మకాలకు ప్రభుత్వ మద్దతు ధర



ముద్దనూరు మేజర్‌న్యూస్: రైతులు తమ కందులను అమ్ముకునేందుకు ప్రభుత్వం మద్దతు ధరను నిర్దేశించడం జరిగిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర రైతులకు మంచి అవకాశం అన్నారు. ముద్దనూరు మండలం, కె తిమ్మాపురం గ్రామంలోని కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కంది పంట సాగు చేసిన రైతులు ప్రభుత్వం పెట్టిన మద్దతు ధర 7550/–లకు అమ్ముకోవడానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు. ఇప్పటి వరకు 20 మంది రైతులు అమ్ముకొనుటకు కంది శ్యాంపిల్స్ తీసుకురావడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర రైతులకు మంచి అవకాశం అని,మద్దతు ధరకు అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న రైతులంతా రిజిస్ట్రేషన్ చేయించుకొని అమ్ముకొనుటకు సన్నద్ధంగా ఉండాలని తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం కొనుగోలుకేంద్రంలో తేమ శాతం కొలిచే పరికరాన్ని అలాగే సంచులకు వేసే ట్యాగ్ లను కూడా పరిశీలించినట్లు తెలిపారు. రైతులు కందులను అమ్ముకునేందుకు దళారులను,మధ్య వర్తులను ఎవరిని నమ్మరాదు అన్నారు. మరిన్ని వివరాలకు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలి అన్నారు. కార్యక్రమంలో అధికార, సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన : జిల్లా వైద్యాధికారి ఎస్ హరిబాబు






కమలాపురం మేజర్‌న్యూస్ విద్యార్థులకు క్షయ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించామని జిల్లా అదనపు వైద్యాధికారి ఎస్ హరిబాబు తెలిపారు ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సంలో భాగంగా జిల్లా క్షయవ్యాధి నివారణ కేంద్రం వారు నిర్వహించుచున్న క్షయ వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని ఎర్రగుడిపాడు హైస్కూల్ నందు విద్యార్థులకు “ క్రియ' వ్యాధిపై అవగాహన కార్యక్రమము నిర్వహించరు ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా ఇల్లా అదనప్పు వైద అధి కారి %ా%. రవిబాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్షయ వ్యాధి వచ్చిన వారికి దగ్గుతో కూడుకున్న లక్షణాలు అధికంగా ఉంటాయి వాటి యొక్క పరిణామాలను, వ్యాధి యొక్క జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు ఈ వ్యాధి వారి నుండి ఇతరులకు శోక కుండా వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు చేతి రుమాలు అడ్డు పెట్టుకోవాలన్నారు వ్యాధి సోకినవారు ప్రతిరోజు సబ్బుతో చేతులు కడుక్కుంటూ ఇతరులకు దూరంగా ఉండాలన్నారు వ్యాధి సోకిన వ్యక్తి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి సమస్యలు తలెత్తమన్నారు క్రమం తప్పకుండా మందులు వాడితే ఈ వ్యాధి త్వరగా నయం అవుతుందన్నారు క్షయ వ్యాధిపై సీడ్స స్వచ్ఛంద సంస్థ సుభాష్ దరియా ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు అనంతరం క్షయ వ్యాధి పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కాళహస్తీశ్వర రెడ్డి డాక్టర్ యు ప్రసాద్ జిల్లా క్షయ కేంద్ర అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ యు. శ్రీనిత ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎల్. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని నేషనల్ సైన్స్ డే సర్ సివి రామన్ ఎఫెక్ట్నను కనుగొన్నందున నిర్వహిస్తారని,చంద్రశేఖర్ వెంకట రామన్ భారత గడ్డపై జన్మించి ఎన్నో పరిశోధనలు చేసి భారతదేశానికి గర్వకారణంగా నిలిచి తొలిసారి భౌతిక శాస్త్రంలో నోబెల్ ప్రైజ్ ను పొందిన ఘనత రామన్ కు చెందినదని తెలియచేశారు.పరిశోధనలు చేసి సమాజానికి అవసరమైన వాటిని కనుగొనడం ఎంతో అవసరమని,వీటి కొరకు విద్యార్థులకు గవర్నమెంట్ స్కాలర్ షిప్‌లను ఇచ్చి ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఉపన్యాస, వ్యాసరచనా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర,డాక్టర్ సి.బాల నారాయణ ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సైన్స్ లేనిదే ప్రగతి లేదు

### డాక్టర్ తులసి రెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు



వేంపల్లి, మేజర్‌న్యూస్: సైన్స్ లేనిదే ప్రగతి లేదని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.గొప్ప శాస్త్ర వేత్త,నోబెల్ పురస్కార గ్రహీత స్వర్గీయ సర్ సి.వీ.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28 న రామన్ తాను కనుగొన్న రామన్ ఎఫెక్టును ఆవిష్క రించారని,అందుకు గుర్తుగా 1987 నుంచి భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినంగా ప్రకటించిందని వివరించారు.ఈ సృష్టిలో అండం మొదలుకొని బ్రహ్మాండం వరకు ప్రతిదీ సైన్స్ తో ముడిపడి ఉన్నాయన్నారు.సైన్స్ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు.ప్రాచీన కాలం లోనే భారత దేశంలో శాస్త్ర విజ్ఞానం పరిఢవిల్లిందని ఆర్యభట్టు ఖగోల శాస్త్రం, వరాహమిహిరుని గణిత శాస్త్రం,చరకుని వైద్య శాస్త్రం ప్రపంచానికి అందించబడ్డాయని చెప్పారు. బాల బాలికలు మట్టిలో మాణిక్యాలని ,వీరి సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం,రామాంజనేయరెడ్డి, రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న,బాబు,వేమా రాజు,బండారు వెంకటేష్, బద్రి, వేమయ్య, నాగరాజు, రమణ రవి,వెంకటేష్,మాష్, మదార్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా బడ్జెట్

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లి, మేజర్‌న్యూస్: ప్రజల అకాంక్షలకు అద్దం పట్టేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు.అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా కేటాయింపుల చేశారని చెప్పారు.గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదెలు చెస్తే ఎన్డీఏ ప్రభుత్వం కొత్త ఊపిరి ఊదుతూ బడ్జెట్‌లో 48 వేల కోట్లు కేటాయింపులు చేశారని చెప్పారు.మొత్తం బడ్జెట్‌లో 6 శాతం ఆరోగ్యం ,వైద్యవిద్యకు నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. 3.22 లక్షల బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ కోసం 6300 కోట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం కోసం 9407 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. దీపం 2.0 క్రింద 2601 కోట్లు ఇచ్చారని అన్నారు.తెలుగుబాషా అభివృద్ధి కి 10 కోట్లు కేటాయించారని అన్నారు.సామాజిక పెన్షన్ల కోసం 27518 కోట్లు కేటాయించారని చెప్పారు.డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్టం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలోని నారాయణ పాఠశాల నందు నేషనల్ సైన్స్ డేని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశం. ఆధునిక ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం లేకుండా మనం జీవితాన్ని ఊహించలేం. ఈ ప్రపంచాన్ని శాసిస్తూ, నడిపించే శక్తిగా సైన్స్ కీలకపాత్ర పోషిస్తోంది. సైన్స్ అద్భుతతను, దాని ప్రభావాన్ని మనందరికీ తెలియజేయడంలో 'నేషనల్ సైన్స్ డే' నేషనల్ సైన్స్ డే ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది. ఇక ఈ 'నేషనల్ సైన్స్ డే' పుట్టుక విషయానికి వస్తే.. భారతదేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న తన ప్రఖ్యాత "రామన్ ఎఫెక్ట్" ను కనుగొన్నారు. ఈ ప్రాచుర్యం చెందిన శాస్త్రీయ పరిశోధనకు గౌరవసూచకంగా భారత ప్రభుత్వం 1987 నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డేను జరుపుకుంటోంది అని వివరించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి వాటి పనీ తీరు గురించి తెలుసుకుని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ అంజనా దేవి కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, అకాడమిక్ డీన్ భాస్కర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో టైలర్లు శుక్రవారం అంతా టైలర్‌ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రాధాకృష్ణ, మాట్లాడుతూ ఉపాధి లేక టైలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టైలర్ల సంఘం అధ్యక్షులు వీరాంజనేయులు మాట్లాడుతూ రెడీమేడ్ వస్త్రాల కారణంగా టైలర్ లకు ఉపాధి లేకుండా పోయిందని, ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ పండగల సందర్భంలోనే కొద్దిపాటి వస్త్రాలు వస్తున్నాయని మిగిలిన సమయాల్లో ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి శివ మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ తీసుకొని టైలర్లకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని, గుర్తింపు కలిగిన టైలర్లకు సబ్సిడీ కింద కుట్టు మిషన్లు జిగ్ జాగ్ మిషన్లు అందించాలని, కుట్టుమిషన్ సెంటర్లు ఏర్పాటు చేసి టైలర్ల వృత్తి పెంపొందించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్లు నన్నే, మాబు, బ్రహ్మం, కాసిం, రవి, ప్రతాప్, సుబ్బారెడ్డి, రఫీ, రియాజ్, పెద్ద నన్నే తదితరులు పాల్గొన్నారు.

## సైన్సు లేనిదే మానవ మానుగడలేదు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లెక్చరర్ సావిత్రి మాట్లాడుతూ ఫిబ్రవరి 28 సార్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నట్లు ప్రకటించారు రోజు అని, 1928లో ఆయన కనుగొన్న ఈ పరిశోధనకు 1930లో ఫిజిక్స్ నోబెల్ పురస్కారం లభించిందన్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవంగాజరుపుకుంటామన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు విజయేంద్ర వాణి మాట్లాడుతూ సైన్స్ లేనిదే మానవ మానవుడా లేదని, పాఠశాల దశ నుండే విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. ఉపాధ్యాయురాలు నిర్మల మాట్లాడుతూ సైన్స్ ప్రచారంలో జన విజ్ఞాన వేదిక చేసిన కృషి అభినందనీయమన్నారు. చెప్పుముకి సంబరాలు అంటే సైన్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి కలిగించి మూఢనమ్మకాల నిర్మూలన కొరకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవిద్రాజు శ్రీలత,పార్వతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన కళా ప్రదర్శన



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల లోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఈ యనమల సుధాకర్, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ మరియు వైద్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మరియు వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వ్యవస్థాపకులు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా చిన్నతనంలో ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు ఎప్పుడు చూడలేదని పిల్లలు ఎంతో చక్కగా నైపుణ్యంతో ఎన్నో సైన్సు ప్రాజెక్టు లు చేసి ప్రదర్శించారని వారిని అభినందించారు. మన భారతీయ మూలాలు విజ్ఞాన అభివృద్ధి కార్యక్రమాన్ని పిల్లలు చక్కగా ప్రదర్శించారని అలాగే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ దినదినాభివృద్ధి చెందుతుంది కావున పిల్లలు ఎప్పటికప్పుడు ఆధునికంగా ఆలోచించే స్థాయికి ఎదగాలన్నారు అలాంటి బోధన ఈ పాఠశాలలో ఉంది అని సంతోషిస్తున్నట్లు వ్యవస్థాపకులు రామాంజనేయులు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ సమాజ సమస్య పరిష్కారమే సైన్స్ అని, అలాగే బ్రతుకును సులభతరం చేయడమే సైన్స్ అన్నారు. సైన్స్ ప్రాజెక్టులు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి, పాఠశాల ఇంచార్జ్ కేశవ రాయుడు, నమిత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దిగువపల్లి గ్రామంలో పప్పూరు గంగిరెడ్డి హత్య

లింగాల,మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం దిగువపల్లి గ్రామంలో కొప్పూరు గంగిరెడ్డి(73) అరటి ఫోటోలో గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా నరికి చంపారు. తన కుమారుడు యోగానంద రెడ్డి వివరాల మేరకు మా నాన్న తోట ఇండ్లు భాగవతం చదివేకి వెళ్తుంటాడు అంతేకానీ ఎవరితో గొడవపడుడు మా నాన్న అలాగే తన పొలం పక్కన ఉన్న కేతిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మరియు వారి తండ్రి గంగిరెడ్డి, వారికి మాకు పొలం తగాదాలు ఉన్నాయని వారి మీద మాకు అనుమానం ఉందని వారు ఎప్పుడూ మా తోటలలో ప్రతాపరెడ్డి, తిరుగు తుంటారు. మా తోటలలో ఎందుకు తిరుగుతున్నావు అని అడుగుతే ఏదేదో తిక్క తిక్క సమాధానం చెప్తారు. పులివెందల రూరల్ సిఐ న్ వి రమణ మాట్లాడుతూ పప్పూరు గంగిరెడ్డి హతమార్చిన వారిని ఎంతటి వారినైనా ఉపేక్షించమని తొందర్లోనే వారిని పట్టుకుంటామని సిఐ రమణ అన్నారు. ఎస్సై మధుసూదన్ రావు మాట్లాడుతూ



పప్పులు గింగిరెడ్డి కుమారుడు యోగానంద రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అనంతరం బాడీని పోస్టుమార్టం కోసం హాస్పిటల్‌కి తరలిస్తామని ఎస్ఐ మధుసూదన్ రావు అన్నారు.

# యూరో కిడ్స్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

### సైన్సు ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతుంది
### పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లె రోడ్డు సమీపంలో యూరో కిడ్స్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు పలు రకాల బొమ్మలను తయారుచేసి పాఠశాలలో ఉంచారు. ఈ బొమ్మలను చూసేందుకు తల్లిదండ్రులతో పాటు పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సందర్శించారు . ఈ సందర్భంగా ఆ బొమ్మలు యొక్క విశిష్టత గురించి చిన్నారులు వచ్చిన వారికి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్వేతా మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28 న రామన్ తాను కనుగొన్న రామన్ ఎఫెక్టును ఆవిష్క రించారని,అందుకు గుర్తుగా 1987 నుంచి భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినంగా ప్రకటించిందని వివరించారు.ఈ సృష్టిలో అండం మొదలుకొని బ్రహ్మాండం వరకు ప్రతిదీ సైన్స్ తో ముడిపడి ఉన్నాయన్నారు.బాల, బాలికలు మట్టిలో మాణిక్యాలని,వీరి సృజనాత్మక తను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరగనున్న అక్షరసాగరం పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయండి

### రచయిత తవ్వా వెంకటయ్య




ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట మండలంలోని విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ బత్తెన మల్లారెడ్డి గారి జీవితం పై ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంకటయ్య రచించిన అక్షర సాగరం పుస్తక ఆవిష్కరణ సభ నేడు ఖాజీపేటలోని టీటీడీ కల్యాణ మండపంలో జరగనుందని , సభకి అందరూ హాజరయి జయప్రదం చేయాల్సిందిగా తవ్వ వెంకటయ్య కోరారు. ఆచార్య మూల మల్లికార్జున్ రెడ్డి సభాధ్యక్షులుగా వహించే కార్యక్రమానికి ఆర్కిటెక్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి విశ్వనాథ్ కుమార్ పుస్తకావిష్కర్తగా యోగి వేమన విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి కె .కృష్ణారెడ్డి, విశిష్ఠ అతిథిగా వైఎస్ఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షంషుద్దీన్ ,ఆత్మీయ అతిథులుగా పుత్తా పుల్లారెడ్డి, ప్రముఖ వైద్యులు పుత్తా బాలి రెడ్డి , ఖాజీపేట మండల విద్యాశాఖ అధికారి బి.నాగ స్వర్ణలత పాల్గొంటున్నారని వెంకటయ్య తెలియజేశారు. మల్లారెడ్డి గారి పూర్వ విద్యార్థులు మిత్రులు బంధువులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# యుసిఐఎల్ తుమ్మలపల్లెలో యువ నాయకత్వంపై దృష్టి సారించాలి

### జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యుసిఐఎల్ లో "స్వచ్ఛతా పక్వాడా వేడుక 2025"లో భాగంగా "వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతను శక్తివంతం చేయడం" అనే అంశంపై అతిథి ఉపన్యాసంతో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంది. మైన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మరియు యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొ. కె. కృష్ణారెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. ప్రొ. రెడ్డి రాకతో కార్యక్రమం ప్రారంభమైంది, ఆ తర్వాత శ్రీ అంజాత్ అలీ, అదనపు సూపరింటెండెంట్ (జియాలజీ) "స్వచ్ఛతా పక్వాడా వేడుక 2025"పై పరిచయ ప్రసంగం చేశారు. శ్రీ విపిన్ కుమార్ శర్మ, అదనపు సూపరింటెండెంట్ (మిల్), ప్రొ. రెడ్డిని ప్రేక్షకులకు పరిచయం చేశారు. డాక్టర్ బి. నవీన్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ (ఫిజిక్స్), ముఖ్య అతిథికి పుష్ప గుచ్ఛం అందజేశారు, తరువాత శ్రీ కిషోర్ భగత్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (మైన్) మరియు శ్రీ సుమన్ సర్కార్, జనరల్ మేనేజర్ (మిల్) భారతదేశ పురోగతిలో సైన్స్ మరియు ఆవిష్కరణల ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బిందువుగా నిలిచిన ప్రొ. రెడ్డి సాంకేతిక అతిథి ఉపన్యాసం, "వికసిత్ భారత్" దృష్టికి అనుగుణంగా సైన్స్ మరియు ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వ పాత్రలను చేపట్టడానికి భారతీయ యువతను శక్తివంతం చేయడంపై దృష్టి సారించింది. వారు తమ అంతర్దృష్టులను మరియు నైపుణ్యాన్ని ప్రేక్షకులతో పంచుకున్నారు, తద్వారా దేశం యొక్క శాస్త్రీయ పురోగతికి దోహదం చేయడానికి వారిని ప్రేరేపించారు. శ్రీ కిషోర్ భగత్ ప్రొ. రెడ్డికి జ్ఞాపికను అందించడంతో సన్మాన కార్యక్రమంతో ఈ కార్యక్రమం ముగిసింది, తరువాత శ్రీ సుమన్ సర్కార్ శాలువాతో సత్కరించారు. శ్రీ మోహన్ రెడ్డి, అదనపు సూపరింటెండెంట్ (మైన్స్), తిరుపతి దేవస్థానం




డైరీ మరియు ప్రసాదాన్ని కృతజ్ఞతా చిహ్నంగా అందించారు. శ్రీ ఎన్.వి. రాజేష్, అదనపు సూపరింటెండెంట్ (మెకానికల్), వందన సమర్పణ చేస్తూ, వారి అంతర్దృష్టితో కూడిన ఉపన్యాసానికి ప్రొ. రెడ్డికి మరియు హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రొ. రెడ్డి మరియు యుసిఐఎల్ ప్రతినిధులతో గ్రూప్ ఫోటో సెషన్‌తో విజయవంతమైన కార్యక్రమం ముగిసింది. ఈ వేడుక శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడానికి మరియు యువతను సైన్స్ మరియు ఆవిష్కరణలలో వృత్తిని కొనసాగించడానికి ప్రోత్సహించడానికి యుసిఐఎల్ యొక్క నిబద్ధతను నొక్కి చెప్పింది, ఈ రంగాలలో ప్రపంచ నాయకుడిగా మారడానికి భారతదేశ ప్రయాణానికి దోహదం చేస్తుంది. "స్వచ్ఛతా పక్వాడా వేడుక 2025" కార్యక్రమం ద్వారా పరిశుభ్రత మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ కార్యక్రమం హైలైట్ చేసింది. ఈ కార్యక్రమంలో రాజు ఇ., పి.శ్రీహర్ష, వాసుదేవ్ రెడ్డి, విజయ్ కుమార్, రామాంజ్యులు, సాంబశివ రెడ్డి, హరినాథ్ రెడ్డి, బాల అంకన్న, ఎల్.రాజేష్, సురేష్, కృష్ణ, జయసింహారెడ్డి, పరమేశ్వర్, గురు, సి.కిషోర్, గోపీనాథ్ దాస్, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా సైన్స్ డే నిర్వహణ

### ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం భాష

కడప, మేజర్‌న్యూస్ : కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆధ్వర్యంలో సైన్స్‌డేను జన విజ్ఞాన వేదిక (జె వి వి) సహకారం తో ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథి మరియు రిసోర్స్ పర్సన్ గా జన విజ్ఞాన వేదిక ఫౌండర్ మరియు లీడర్ డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి విచ్చేసి విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానానికి సంబంధించి అమూల్యమైన సూచనలను సలహాలను అందివ్వడం జరిగినది. విద్యార్థిలో శాస్త్రీయ దృక్పథాన్ని ఏ విధంగా పెంపొందించవచ్చని తెలియజేశారు. ప్రతి విద్యార్థి కూడా శాస్త్రీయ దృక్పథంతోనే విద్యను అభ్యసించాలని కోరడం జరిగింది. విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని కలిగి ఉండడం వల్ల మూఢనమ్మకాలకు స్వస్తి పలకవచ్చని, ఎలాంటి భయాలకు గురి కాకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా జీవించవచ్చని తెలియజేసెను. ప్రతి విద్యార్థి సైన్స్‌ను తమ నిజ జీవితానికి అనుమతింప చేసుకొని ఆనందకరమైన జీవితాన్ని గడపాలని లేనిపోని అపోహలకు గురి కావద్దని, యితరుల చేతుల్లో మోసపోవద్దని తెలియజేయడమే కాకుండా విద్యార్థుల చేత ప్రాక్టికల్ గా కొన్ని సాధనలు చేసి చూపించడం జరిగినది. భౌతిక శాస్త్రం యొక్క సూత్రం ఆధారంగా కొన్ని సాధనలు విద్యార్థులు చేత ప్రాక్టికల్ చేయించారు. ప్రతి విద్యార్థి కేవలం మార్కుల కోసం కాకుండా విజ్ఞానాన్ని ఆర్జించే విధంగా తమ విద్యను కొనసాగించాలని, విద్యావంతులైన యువతులు ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా, ఉద్యోగాలు సృష్టించే స్థాయికి చేరుకోవాలని చెప్పారు. ప్రతి తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి స్నేహపూర్వకమయిన వాతావరణం లో పిల్లల్ని పెంచాలని, ఆ విధంగా పెరిగిన పిల్లలు




మంచి ప్రయోజకులు అవుతారని తెలియ చేసారు. ప్రస్తుత సమాజంలో సినిమాల ప్రభావం విద్యార్థుల మీద ప్రతికూలంగా ఉన్నదని, ఇలాంటి ప్రతికూల వాతావరణంకు గురికాకుండా జాగ్రత్తగా విద్య ను అభ్యసించి గురువుల యొక్క సూచనలు మేరకు విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్ డాక్టర్ వి. సలీం భాష , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. గురువిరెడ్డి, జె వి వి ఫౌండర్ డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి , యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. వెంకటరామిరెడ్డి, డాక్టర్ వెంగల్ రెడ్డి , ఎం. రాంబాబు, బి. విశ్వనాథ ,జన విజ్ఞాన వేదిక సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి, డాక్టర్ శచీదేవి, ఇతర అధ్యాపకులు ఇతర అధ్యాపకులు హాజరు కావడం జరిగినది.

# ప్రభుత్వ నిధులను దోచుకుంటున్న ఉపాధి సిబ్బంది

### పాత గుంతలు తవ్వండి మాకు మామూలు ఇవ్వండి..?

కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూలీలు రైతులు ఉదయం 5, 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉపాదిపని చేసే క్రమంలో కొంత మంది రైతులు కూలీలు ఉపాధి హామీ పథకం తో పాటు ఇతర పనులను కూడా చేసుకుంటూ జీవనం గడిపే వారు.ఇటీవల కాలంలో పలు రకాల విధి విధానాలతో ఉపాధిహామీ పథకం, అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీఐ మండల కార్యదర్శి జి సునీల్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఉదయం పిడుగు పల్లె. ,పెండ్లిమర్రి గ్రామాలకు చెందిన ప్రజలు ఉపాధి పనులు చేస్తూ ఉన్న కూలీలతో చర్చించిన పాత స్టాగ్డ్ గుంతలను కొత్తగా చేస్తూ న్న మామూళ్ల మత్తులో ఉపాధి సిబ్బంది మండల కార్యదర్శి సునీల్ కుమార్ మాట్లాడుతూప్రభుత్వ అధికారులు ఉద్యోగులు సిబ్బంది ఉపాధి హామీ పథకం అమలు చేయడం లో జరుగుతున్న నిర్లక్ష్యం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కూలీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మా పేదలకు న్యాయం జరిగేందుకు జిల్లా అధికారులు కలస పాడు మండలం లో ఉపాధి హామీ పథకం అమలులో జరుగుతున్న అక్రమాలు అవినీతినిఅరికట్టేందు,.ఉపాధి కూలీలు అడవి ప్రాంతల్లోపని చేస్తున్న పరిసరాల్లో కూలీలకు కనీస అవసరాలకి, కావలసిన త్రాగునీరు ఎండ తీవ్రత సమయంలో నీడ పందిరి లేదా షామియానాలతో నీడ ఎందుకు ఏర్పాటు చేయ లేదని స్థానిక ప్రజలు ఉపాధి కూలీలు పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న ఏ పీ ఓ, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇటీవల రెండు రోజుల క్రితం ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రాంతాన్ని సందర్శించిన, ఏ పి ఓ. శివశంకర్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు .మండలస్థాయి అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి (ఏ పీ ఓ,)టెక్నికల్ అసిస్టెంట్, ఈ సి, సిబ్బంది మండలంలో ఉన్నారా లేదా అనే అనుమానం ప్రజల్లోకి రాక ముందే జిల్లా ఉన్నతాది కారులు ప్రత్యేక దృష్టి నిలిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సీ పి ఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.

# అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఖాజీపేట దర్జీలు



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ దర్జీల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు ఖాజీపేట కి చెందిన దర్జీలు భూమాయపల్లి దగ్గర కల అనాదాశ్రమం నందు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్జీలు మాట్లాడుతూ రెడీమేడ్ బట్టలు విరివిగా రావడం వలన యువత దానిమీద మోజుతో వాటిపైన ఆసక్తి చూపుతూ కొనుగోలు చేయడంతో దర్జీల దగ్గర బట్టలు చేసి కుట్టించుకొనేవారు తక్కువయ్యారనీ దీనితో మా దర్జీల జీవన భృతికి ఆటంకం ఏర్పడిందని, రెడీమేడ్ వస్త్రాలు తక్కువ ధరకు దొరకడం, వివిధరకాల ఆకర్షణలతో టీషర్టులు, జీన్‌ప్యాంట్లు విరివిగా దొరుకుతున్నాయనీ సంతలో సైతం రెడీమేడ్ దుస్తులు విక్రయిస్తుండటంతో ప్రజలు వాటిపైన ఆకర్షితులవుతున్నారు అని వాపోయారు. దానికి తోడు కుట్టడానికి అవసరమయ్యే సరంజామా క్యాన్‌వాస్, గుండీలు, హుక్సులు, దారాలు, ఆయిల్‌మిషన్ ల ధరలు పెరగడంతో దర్జీల దగ్గర బట్టలు ఇచ్చి కుట్టించుకొంటే ధర ఎక్కువ అవుతుందని అదే రెడీమేడ్ తీసుకొంటే తక్కువ ధరకు దొరుకుతాయని వాటిమీద ఆదరణ చూపిస్తున్నారనీ గిరాకులు దర్జీల వద్దకు వచ్చి బట్టలు కుటించుకొనే ఓపిక నశించిందనీ దర్జీల చేతికి ఇస్తే సరైన సమయానికి బట్టలు కుట్టించి ఇవ్వలేరేమో అన్న అపోహతో అప్పటికప్పుడు రెడిమెడ్ షాపులలోకి వెళ్ళి తమకు కావాల్సిన దుస్తులను ఎంపిక చేసుకొంటున్నారనీ దీని ప్రభావం మా దర్జీల పై చాలా పడిందనీ పేర్కొన్నారు. అలాకాకుండా ప్రజలు నాణ్యత విషయంలో ఒక్కసారి ఆలోచించాలని, ప్రభుత్వం సైతం వివిధ ప్రోత్సాహకాల ను అందించి మమ్మల్ని గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఏది ఏమైనా మా దర్జీల దినోత్సవం నాడు అనాధలు అయిన ఇంతమంది కడుపు నింపడము ఆనందంగా ఉందని మా సంఘం తరపున ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల వినోద్ కుమార్

కమలాపురం మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ సూర్య హై స్కూల్ కరస్పాండెంట్ టి వీ సుబ్బారెడ్డి తెలిపారు శుక్రవారం ఎన్ హెచ్ ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల మరియు సూర్య హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించరు. ఈ సందర్భంగా సూర్య హై స్కూల్లో విద్యార్థులు తయారుచేసిన పరికరాలను వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ సివి రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందర్భంగా ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. విద్యార్థులు స్థాయిలోనే పరిశోధనకు బీజం పడాలని ఆయన తెలిపారు, శాస్త్ర సాంకేతికత నైపుణ్యాలను మెరుగుపరచుకొని భావి భారతానికి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా బోధన ప్రాంతీయ భాషలలో జరి గితే అప్పుడు విద్యార్థులకు మెరుగైన ఫలితం లభిస్తాయని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో సూర్య హై స్కూల్ ఉపాధ్యాయులు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగ శిల్పా దేవి, శిరీష, వెంకటలక్ష్మి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


# జ్ఞానమే శక్తి- శాస్త్రమే కీలకం

## సైన్స్ డే వేడుకల్లో బీరం సుబ్బారెడ్డి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవ సైన్స్ డే వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా జరిపారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్, రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా నేడు ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవ వేడుకలో భాగంగా బీరం విద్యాసంస్థల అధినేత, కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి కేక్ కట్ చేసి తదనంతరం మాట్లాడుతూ జ్ఞానమే శక్తి - శాస్త్రమే కీలకమని జ్ఞానం మరియు అవగాహన ద్వారా వ్యక్తులు, సమాజానికి సైన్స్ ఎలా సాధికారత కల్పిస్తుందో తెలిపారు.మరియు సైన్స్ మానవాళికి ఒక అందమైన బహుమతి అని మనం దానిని వక్రీకరించకూడదని అన్నారు. అలాగే భవిష్యత్తును అంచనా వేయడానికి ఉత్తమ మార్గమే సైన్స్అని, మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడంలో మనం సైన్స్ లో మాత్రమే గణనీయమైన పురోగతి సాధించగలుగుతున్నామన్నారు. మానవ జీవితానికి మరియు సైన్స్ కి అవినాభావ సంబంధం ఉందన్నారు. విద్యార్థులను సైన్సు కు సంబంధించిన ప్రశ్నలను అడిగారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ డే యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత,కళాశాల ప్రిన్సిపాల్ హేమ్ చందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నంది వాహనంపై వీర బ్రహ్మేంద్రుడు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు నంది వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం వేకువ జామునే స్వామి వారు మరియు తన మనుమరాలు జగన్మాత శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారు కలిసి వేదపండితులు, బాజా భజంత్రీలు తో గ్రామోత్సవం గా వెళ్లి బ్రహ్మంగారి నివాసం దగ్గర పూజలు జరుపుకొని భక్తులకు దర్శనమిచ్చారు, ఈ ఉత్సవంలో కందిమల్లాయపల్లె ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, కొబ్బరి కాయలు కొట్టి, మొక్కులు తీర్చుకున్నారు,ఈ గ్రామోత్సవం దేవస్థాన సిబ్బంది మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు. అలాగే మధ్యాహ్నం మహా ప్రసాదం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో భక్తులకు పంపిణీ చేశారు. రాత్రికి పుష్ప రథోత్సవం నిర్వహించారు.

# నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## ఎంపీడీవో రామచంద్రా రెడ్డి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: మైలవరం మండలంలోని వివిధ గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ మార్చి 1వ తేదీ ఉదయం 7 గంటల నుండి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించవలెనని ఫిబ్రవరి నెల కు సంబంధించిన మార్చి 1న జరిగే సామాజిక పింఛన్ల పంపిణీ పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా జరగాలని మైలవరం ఎంపీడీవో రామచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పెం క్షన్ దారుల సౌలభ్యం కోసం పింఛన్ల పంపిణీ ఉదయం 6 గంటలకు బదులు ఏడు గంటలకు మొదలు పెట్టాలని పింఛన్ల పంపిణీ లబ్ధిదా రులకు గౌరవంగా సంతృప్తికరంగా జరపాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్దేశించిన యాప్ లో పింఛన్ల పంపిణీ నమోదు చేయాలన్నారు.తప్పక పెన్షన్ దారునికి ఇంటి వద్దనే పెన్షన్ మొత్తం అందజేయవలెనని 300 మీటర్లు కంటే ఎక్కువ దూరంలో పంపిణీ చేస్తే ఏ కారణం చేత చేయాల్సి వచ్చిందో యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. మండలంలోని మొత్తం పింఛన్దారులు. 6392 పంపిణీ చేయవలసిన మొత్తం. 2, 66,99, 500=00 సిబ్బంది అందరూ పి 4 సర్వే,వర్క్ ఫ్రం హెూం సర్వే చేయుటకు మీ ఇంటి వద్దకు సిబ్బంది వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలన్నారు.



# అమృత కలశం పేరిట.. పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో శుక్రవారం లిఅమృత కలశంలి పేరిట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణులు, ఆర్యవైస్యులు మొత్తం ఐదు కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతి అమావాస్య రోజు ఈ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మిట్ట మహేశ్వర్ గుప్తా , వాసవి క్లబ్ సభ్యులు , ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన పిడి..



వల్లూరు, మేజర్‌న్యూస్ : వల్లూరు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఆదిశేషారెడ్డి పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లూరు, కుమారుని పల్లె, కొప్పోలు గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ ఫారంఫండ్, ఫీడర్ ఛానల్ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనివాస పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



వేంపల్లి,మేజర్ న్యూస్: పట్టణం లోని శ్రీనివాస పాఠశాలలో గణాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుంచి పదవ తరగతి విద్యార్థులు సైన్స్ డేలో అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూ నాలు ప్రదర్శించారు. ఇందులో లైఫ్ ప్రాసెసింగ్, స్వచ్ఛ భారత్, గ్లోబల్ వార్మింగ్, ఐఆర్ సెన్సార్ సెక్యూరిటీ అలారం, క్షేత్రగణిత, జానపద కళలు, దశా వతారాలు, రామాయణ భాగాలు మొదలగు మోడల్స్ ఎగ్జిబిషన్లను నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాస పాఠశాల కరస్పాండెంట్ కేశవులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దేశంలో జాతీయ సైన్స్ వేడుకలు జరుపుకుంటారన్నారు.మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహద పడిందని అన్నారు.ఈ